



# టుడే

మాచర్ల తెలుగు దినపత్రిక



సంప్రదించండి 99122 51878

సంపుటి : 01 , సంచిక : 131 , శుక్రవారం 23 -01-2026, పేజీలు : 4, వెల: రూ 2 , ఎడిటర్ : యరగొర్ల హరికృష్ణ , పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

## ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ... ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి



**మావోయిస్టుల ఏరివేత ముమ్మరం**

**సారండా అడవుల్లో భద్రతా దళాల వేట**

**2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం**

ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సింగ్‌భూం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్‌లో 15 మంది మావోయిస్టులు హతమయ్యారు. సారండా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, సింగ్‌భూం జిల్లాలోని సారండా అటవీ ప్రాంతంలో

## లోయలో పడిన ఆర్మీ వాహనం.. 10 మంది సైనికులు మృతి




**జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం**

**200 అడుగుల లోతులోకి పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం**

**గాయపడిన సైనికులు మిలిటరీ ఆసుపత్రికి తరలింపు**

జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన వాహనం లోయలో పడిపోయింది. చంబా-బందేర్వా హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో ప్రమాదం సంభవించింది. లోయలో సుమారు 200

## పార్టీ నేతలకు కీలక సూచన చేసిన పవన్ కల్యాణ్



**ఇతర వ్యక్తుల మధ్య జరిగే వాటిని జనసేనకు ఆపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న పవన్**

**వివాహేతర సంబంధాలను కూడా జనసేనపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని వ్యాఖ్య**

**దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు ఖండించాలని సూచన**

## దావోస్ వేదికగా తెలుగు నేతల భేటీ: విద్యా, ఐటీ రంగాల అభివృద్ధిపై రేవంత్ - లోకేష్ చర్చలు



## ఈడీ విచారణకు హాజరైన విజయసాయిరెడ్డి



మద్యం కుంభకోణం కేసులో ఈడీ విచారణకు విజయసాయిఈ కేసులో విజయసాయిని ఏ5గా చేర్చిన సిట్ రేపు విచారణకు హాజరుకానున్న మిథున్ రెడ్డిఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. దాదాపు రూ. 3,500 కోట్ల అవినీతి జరిగిందన్న అనుమానాలతో ఈడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో భాగంగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈరోజు ఈడీ విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ఈ కేసులో విజయసాయిరెడ్డిని ఏ5 నిందితుడిగా చేర్చిన సంగతి తెలిసిందే. గతేడాది మేలో మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేయగా, ఇప్పుడు విచారణను ముమ్మరం చేసింది. 2019 నుంచి 2024 మధ్య రూపొందించిన మద్యం విధానంలో

## ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా: జగన్ స్పష్టీకరణ



**ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి హాజరవుతానని స్పష్టం చేసిన జగన్**

**భూముల సమగ్ర రీసర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ' అని తీవ్ర ఆరోపణ**

**కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని విమర్శలు**

**ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి ప్రజల్లోనే ఉంటానని ప్రకటన**

**తన ఎమ్మెల్యేలు సభకు రాకపోవడంపై స్పీకర్ వ్యాఖ్యలకు జగన్ కౌంటర్**

## విశాఖపట్నంలో గ్లోబల్ డెలివరీ సెంటర్... యాక్సెంచర్ సీఎస్ఓను కోరిన మంత్రి నారా లోకేశ్




**దావోస్ పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేష్ కీలక భేటీలు**

**విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయాలని యాక్సెంచర్‌కు ప్రతిపాదన**

**ఏపీ విద్యార్థులకు ప్రత్యేక కోర్సుల కోసం కేంబ్రిడ్జి వర్సిటీతో చర్చలు**

**టెక్నాలజీ, విద్యారంగాల్లో భాగస్వామ్యం కావాలని అంతర్జాతీయ సంస్థలకు విజ్ఞప్తి**

**ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం చెబుతామన్న సంస్థల ప్రతినిధులు**

## పర్యాటకానికి ఏపీ అన్‌లాక్: సీఎం చంద్రబాబు



**పర్యాటక ప్రాజెక్టుల కోసం ఏపీని అన్‌లాక్ చేశామన్న సీఎం చంద్రబాబు**


**ఆతిథ్య రంగంలో పెట్టుబడులపై తమారా లీజర్ సంస్థతో చర్చలు**

**విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు కాలిబో ఏఐ సంస్థకు పిలుపు**

**పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్టు వెల్లడి**

**గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం ఏర్పాటుకు తమారా సంస్థ ఆసక్తి**

## అనంత్ అంబానీ చేతికి రూ.12.5 కోట్ల వాచ్... 'వంతార' స్ఫూర్తితో అద్భుత రూపకల్పన



# ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ... ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి

ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సింగ్‌భూం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్‌లో 15 మంది మావోయిస్టులు హతమయ్యారు. సారండా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, సింగ్‌భూం జిల్లాలోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కోబ్రా బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో, బలగాలు దీటుగా ప్రతిఘటించాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది.2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిర్మూలన చర్యలను ముమ్మరం చేశాయి. ఝార్ఖండ్‌లో జరిగిన ఈ తాజా ఎన్‌కౌంటర్‌ను కూడా ఈ ఆపరేషన్లలో భాగంగానే అధికారులు చూస్తున్నారు.మృతుల గుర్తింపు, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ ఘటనతో మావోయిస్టుల ఏరివేత దిశగా మరో కీలక ముందడుగు పడినట్లయిందని భద్రతా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా: జగన్ స్పష్టీకరణ

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గురువారం కీలక ప్రకటన చేశారు. తనకు ప్రతిపక్ష నేత (ఝూ) హోదా కల్పిస్తే తప్ప అసెంబ్లీలో అడుగుపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. అధికార కూటమి ప్రభుత్వ అక్రమాలను, తప్పుడు పనులను సభలో ఎండగట్టాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, అప్పుడే తనకు తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడానికి స్పీకర్‌కు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. "అసెంబ్లీలో ఉన్నది ఒక్కటే ప్రతిపక్షం, అది వైసీపీ మాత్రమే. మిగతా పార్టీలన్నీ ప్రభుత్వంలో భాగస్వాములే. మరి మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా స్పీకర్ ఎందుకు అడ్డుకుంటున్నారు? ఇది ప్రజాస్వామ్యమా అని మీరు స్పీకర్‌ను ప్రశ్నించాలి" అని జగన్ అన్నారు. అసెంబ్లీకి హాజరుకాని ఎమ్మెల్యేలకు "పని చేయకపోతే జీతం లేదు" (నో వర్క్, నో పే) విధానం అమలు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిన్న లక్నోలో జరిగిన సదస్సులో సూచించిన నేపథ్యంలో జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు 2024 నుంచి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే.

భూముల సమగ్ర రీసర్వే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'క్రెడిట్ చోరీ'కి పాల్పడుతున్నారని జగన్ తీవ్రంగా ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన 'భూ రక్ష', 'భూ హక్కు' పథకాలను చంద్రబాబు హైజాక్ చేశారని, ఈ బృహత్కార్యంలో ఆయన పాత్ర ఏమాత్రం లేకపోయినా ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తన పాదయాత్ర సందర్భంగా రైతులు భూ వివాదాలు, టైటిల్స్ సమస్యలపై తన వద్ద గోడు వెళ్లబోసుకున్నారని, అందుకే 2019 మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చామని గుర్తుచేశారు. తమ హయాంలో రూ.6,000 కోట్లు ఖర్చు చేసి, దాదాపు 40,000 మంది సిబ్బందిని నియమించి అత్యాధునిక టెక్నాలజీతో సమగ్ర భూ సంస్కరణలు చేపట్టామని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని తెలిపారు.కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక, రైతులకు గతంలో ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను వెనక్కి తీసుకుని, వాటి రంగు మార్చి మళ్లీ ఇస్తూ మొత్తం ఘనత తనదేనని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ కొత్త పాస్‌బుక్‌లలో తప్పులు ఎక్కువగా ఉండటంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయన్నారు. అంతేకాకుండా, ఈ పథకం అమలును ప్రశంసిస్తూ కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్ల నిధులను కూడా టీడీపీ నాయకత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించడం సంచలనం రేపింది.ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలుకూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని జగన్ ఆరోపించారు. సంక్రాంతి జూదం, గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు, పైనుంచి కింది వరకు కమీషన్ల దందా నడుస్తోందని విమర్శించారు. ఇసుక ధరలు రెట్టింపు అయినా ప్రభుత్వ ఆదాయం పెరగలేదని, ఆ డబ్బు ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. అమరావతి పనుల్లో తమకు అనుకూలమైన కొద్దిమంది కాంట్రాక్టర్లకే అధిక రేట్లకు ప్రాజెక్టులు కట్టబెడుతున్నారని ఆరోపించారు.ప్రభుత్వ వ్యతిరేకత గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు, సరైన సమయంలో పాదయాత్ర చేస్తామని జగన్ తెలిపారు. ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి, మరో ఏడాది పాటు ప్రజల మధ్యే రోడ్లపై ఉంటామని పార్టీ సమావేశంలో చెప్పినట్లు ఆయన స్పష్టం చేశారు.

# విశాఖపట్నంలో గ్లోబల్ డెలివరీ సెంటర్... యాక్సెంచర్ సీఎస్ఓను కోరిన మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పెట్టుబడులు, ప్రతిష్ఠాత్మక సంస్థల భాగస్వామ్యాలు తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దావోస్ పర్యటనలో వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. తన పర్యటనలో నాలుగో రోజు ఆయన టెక్నాలజీ దిగ్గజం యాక్సెంచర్ (ూఎఎవత్‌బతీవ), ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు, విద్యాభివృద్ధికి ఉన్న అవకాశాలను వారికి వివరించి, కీలక ప్రతిపాదనలు ముందుంచారు.విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయండిముందుగా, యాక్సెంచర్ చీఫ్ స్ట్రాటజీ & సర్వీస్ ఆఫీసర్ (సీఎస్ఓ) మనీష్ శర్మతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో తమ గ్లోబల్ డెలివరీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులను సద్వినియోగం చేసుకొని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్, డిజిటల్ కార్యకలాపాలకు విశాఖను కేంద్రంగా మార్చుకోవాలని సూచించారు. ఏపీలో నైపుణ్యాభివృద్ధికి తమ 'ఫ్యూచర్ రైట్ స్కిల్స్ నెట్‌వర్క్' ద్వారా సహకారం అందించి, సంస్థకు అవసరమైన వర్క్‌ఫోర్స్‌ను తయారు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి క్వాంటం వ్యాలీ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (=×ూ) లలో భాగస్వామ్యం కావాలని కూడా ఆహ్వానించారు.దీనిపై మనీష్ శర్మ స్పందిస్తూ.. ఏఐ టాలెంట్ అభివృద్ధిపై తమ సంస్థ భారీగా పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 80,000 మంది ఏఐ నిపుణులను తయారు చేయడమే లక్ష్యమని, ఇందులో ఎక్కువ భాగం భారత్‌పైనే దృష్టి సారించామని వివరించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తమ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఏపీ విద్యార్థులకు కేంబ్రిడ్జి కోర్సులుఅనంతరం, కేంబ్రిడ్జి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డెబ్బీ ప్రెంటిస్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8-10 తరగతుల విద్యార్థులకు వాతావరణ మార్పులు, సుస్థిరత, భవిష్యత్ నైపుణ్యాలపై కేంబ్రిడ్జి సర్టిఫైడ్ ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించాలని కోరారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలతో కలిసి జాయింట్ రీసెర్చ్, కరిక్యులమ్ డెవలప్‌మెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాల కోసం ఒప్పందం చేసుకోవాలని ప్రతిపాదించారు. ఆంధ్రా యూనివర్సిటీ, ఐఐటీ తిరుపతి వంటి సంస్థలతో కలిసి ఏఐ, డేటా సైన్స్ వంటి అధునాతన రంగాల్లో పరిశోధనలు చేపట్టే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రతిపాదనలపై స్పందించిన డెబ్బీ ప్రెంటిస్, భారత్‌లో తాము ఇప్పటికే క్లైమేట్ ఎడ్యుకేషన్, డిజిటల్ స్కిల్స్‌పై దృష్టి సారించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని, త్వరలోనే తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని చెప్పారు.

# పార్టీ నేతలకు కీలక సూచన చేసిన పవన్ కల్యాణ్

జనసేన పార్టీపై ఎటువంటి దుష్టశక్తుల ప్రభావం పడకుండా జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు కాపు కాస్తున్నారని... పార్టీ పట్ల వారికున్న నిబద్ధత చాలా గొప్పదని ఏపీ డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీకి చెందిన కొందరు కీలక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. సంస్థాగత అంశాలపై నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో వ్యక్తుల మధ్య జరిగే ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేన పార్టీకి ఆపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కిరాయి వక్తలు, కిరాయి మాధ్యమాలు కలిసి పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ప్రత్యేకంగా వివాహేతర సంబంధాలు వంటి వ్యక్తిగత అంశాలను కూడా జనసేనపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని పవన్ పేర్కొన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ విధమైన నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాలని సూచించారు.

# ఈడీ విచారణకు హాజరైన విజయసాయిరెడ్డి

మద్యం కుంభకోణం కేసులో ఈడీ విచారణకు విజయసాయిఈ కేసులో విజయసాయిని ఏ5గా చేర్చిన సిట్ రేపు విచారణకు హాజరుకానున్న మిథున్ రెడ్డిఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (జుఐ) దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. దాదాపు రూ.3,500 కోట్ల అవినీతి జరిగిందన్న అనుమానాలతో ఈడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో భాగంగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈరోజు ఈడీ విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ఈ కేసులో విజయసాయిరెడ్డిని ఏ5 నిందితుడిగా చేర్చిన సంగతి తెలిసిందే. గతేడాది మేలో మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేయగా, ఇప్పుడు విచారణను ముమ్మరం చేసింది.2019 నుంచి 2024 మధ్య రూపొందించిన మద్యం విధానంలో విజయసాయిరెడ్డి పాత్ర ఏమిటి? మద్యం కంపెనీల నుంచి వచ్చిన లంచాలు, షెల్ కంపెనీల ఏర్పాటు, వాటి ద్వారా విదేశాలకు నిధుల మళ్లింపు వంటి అంశాలపై ఈడీ అధికారులు ప్రశ్నించనున్నట్టు సమాచారం. ఈ విచారణలో ఆయన వాంగ్మూలాన్ని కూడా నమోదు చేయనున్నారు.కేసులో రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని రేపు (శుక్రవారం) విచారణకు హాజరుకావాలని అధికారులు పిలిచారు. ఇప్పటికే సిట్ అరెస్ట్ చేసి, బెయిల్‌పై ఉన్న మిథున్ రెడ్డిని ఇప్పుడు మనీలాండరింగ్ కోణంలో ప్రశ్నించనున్నారు. వరుసగా ఇద్దరు కీలక నేతలు ఈడీ విచారణ ఎదుర్కొంటుండటంతో ఏపీ రాజకీయాల్లో ఈ లిక్కర్ స్కామ్ కేసు మరింత హాట్ టాపిక్‌గా మారింది. రానున్న రోజుల్లో ఈ కేసు ఇంకెన్ని మలుపులు తిరుగుతుందోనన్న ఆసక్తి పెరుగుతోంది.

# అనంత్ అంబానీ చేతికి రూ.12.5 కోట్ల వాచ్... 'వంతార' స్ఫూర్తితో అద్భుత రూపకల్పన

రిలయన్స్ ఇండస్ట్రీస్ వారసుడు అనంత్ అంబానీ మరోసారి తన విలాసవంతమైన చేతి గడియారంతో వార్తల్లో నిలిచారు. ఆయన కోసం ప్రముఖ లగ్జరీ బ్రాండ్ జాకబ్ అండ్ కో ప్రత్యేకంగా తయారు చేసిన 'ఆపరా వంతార గ్రీన్ కామో' వాచ్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దీని విలువ సుమారు 1.5 మిలియన్ డాలర్లు, అంటే భారత కరెన్సీలో రూ.12.5 కోట్లు. ఇది కేవలం ఒక వాచ్ మాత్రమే కాదు, అనంత్ వన్యప్రాణి సంరక్షణ అభిరుచికి, ఆయన కలల ప్రాజెక్ట్ 'వంతార'కు ప్రతిబింబంగా నిలుస్తోంది.ఇది కేవలం వాచ్ కాదు.. ఒక అద్భుత కళాఖండంఈ వాచ్ రూపకల్పన అద్భుతంగా ఉంది. వాచ్ డయల్ మధ్యలో చేతితో చిత్రించిన అనంత్ అంబానీ చిన్న బొమ్మను అమర్చారు. దీనికి ఇరువైపులా ఒక సింహం, ఒక బెంగాల్ పులి సూక్ష్మమైన ప్రతిమలు ఉన్నాయి. ఇవి వంతార ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యాన్ని సూచిస్తాయి. దాదాపు 400 రత్నాలు, వజ్రాలు పొదిగి, పచ్చటి అడవిని తలపించేలా ఈ వాచ్‌ను రూపొందించారు. ఇందులో డిమాంటోయిడ్ గార్నెట్స్, సావొరైట్స్, గ్రీన్ సఫైర్స్ వంటి విలువైన రాళ్లను ఉపయోగించారు. ఈ రత్నాల మొత్తం బరువు 21.98 క్యారెట్లు.జాకబ్ అండ్ కో 'ఆపరా' సిరీస్‌లో భాగంగా వచ్చిన ఈ వాచ్, సమయం చూపడంతో పాటు తిరిగే యంత్ర భాగాలు, సంగీతాన్ని వినిపించే ప్రత్యేకతలను కూడా కలిగి ఉంది. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో 3,500 ఎకరాల్లో ఏర్పాటు చేసిన వంతార వన్యప్రాణి సంరక్షణ కేంద్రం స్ఫూర్తితోనే ఈ వాచ్‌ను డిజైన్ చేశారు. ఈ కేంద్రంలో అత్యాధునిక వెటర్నరీ ఆసుపత్రులు, 1,50,000 పైగా జంతువులు ఉన్నాయి.వాచ్‌పై నెట్టింట విస్తృత చర్చ

ప్రస్తుతం ఈ వాచ్‌పై సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరుగుతోంది. కొందరు దీని అద్భుతమైన పనితనాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు దీని ఖరీదుపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సంపద ప్రదర్శనతో పాటు ఒక ఆశయానికి ప్రతీకగా నిలిచే ఇలాంటి విలాసవంతమైన వస్తువులు నేటి సంపన్నులను ఆకర్షిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.

# దావోస్ వేదికగా తెలుగు నేతల భేటీ: విద్యా, ఐటీ రంగాల అభివృద్ధిపై రేవంత్ - లోకేష్ చర్చలు

దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (ఔజుఖీ) వేదికగా తెలుగు రాష్ట్రాల నేతల కలయిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని లోకేష్ శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. అంతర్జాతీయ వేదికపై ఇద్దరు యువ నేతలు ఇలా కలిసి కనిపించడం ఉభయ రాష్ట్రాల మధ్య సత్సంబంధాలకు సంకేతంగా కనిపిస్తోంది.ఈ భేటీలో ప్రధానంగా రెండు రాష్ట్రాల అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా విద్యా రంగంలో తీసుకురావాల్సిన విప్లవాత్మక మార్పులు, ఐటీ రంగాన్ని మరింత బలోపేతం చేయడం, యువతకు అవసరమైన స్కిల్ డెవలప్‌మెంట్ (నైపుణ్యాభివృద్ధి) వంటి అంశాలపై ఇరువురు నేతలు తమ ఆలోచనలను పంచుకున్నారు. రెండు రాష్ట్రాలు పోటీ పడుతూనే, పరస్పర సహకారంతో ముందుకు సాగడం వల్ల కలిగే ప్రయోజనాలపై ఈ సమావేశంలో లోతుగా చర్చించారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారానే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అమలు చేస్తున్న ఐటీ విధానాలు, ఏపీలో ప్రవేశపెడుతున్న నూతన సంస్కరణల గురించి లోకేష్ ఈ భేటీలో ప్రస్తావించారు. భవిష్యత్తులో ఐటీ హబ్‌లుగా రెండు రాష్ట్రాలను ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు అవసరమైన వ్యూహాలపై ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం.మరోవైపు, ఇదే దావోస్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కూడా సీఎం రేవంత్ రెడ్డి కలిసే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ వీరిద్దరి భేటీ జరిగితే, అది రెండు రాష్ట్రాల మధ్య ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి, పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతాన్నిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అంతర్జాతీయ సదస్సు తెలుగు రాష్ట్రాలకు భారీ పెట్టుబడులను తీసుకువస్తుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పర్యాటకానికి ఏపీ అన్‌లాక్: సీఎం చంద్రబాబు

ఏపీలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఇందుకోసం రాష్ట్రాన్ని పూర్తిగా అన్‌లాక్ చేశామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ఆయన పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలపై ప్రధానంగా దృష్టి సారించారు.

సదస్సులో భాగంగా తమారా లీజర్ సీఈఓ సృష్టి శిబులాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఆతిథ్య రంగంలో పెట్టుబడి అవకాశాలను ఆమెకు వివరించారు. పర్యాటక ప్రాజెక్టులకు ఇప్పటికే పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడిదారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో, అలాగే కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేయడానికి అపార అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. దీనిపై స్పందించిన తమారా ప్రతినిధులు, గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం పార్కులు, విశాఖ వంటి నగరాల్లో హోమ్ స్టే ప్రాజెక్టులు చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామని తెలిపారు.మరోవైపు కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటితోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఇప్పటికే అమరావతిలోని ఓ ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో తమ సంస్థ యువతకు ఏఐలో శిక్షణనిస్తోందని కాలిబో ప్రతినిధులు సీఎంకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా విస్తరించాలని చంద్రబాబు సూచించారు. విశాఖపట్నంలోని మధురవాడ ఐటీ సెజ్‌లో ఒక "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కాలిబో ఏఐ సంస్థను ఆయన ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రి టీజీ భరత్ కూడా పాల్గొన్నారు.

## 2035 నాటికి ఏపీ 'డే-జీరో రెడీ స్టేట్' గా గుర్తింపే లక్ష్యం: దావోస్‌లో మంత్రి నారా లో



ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ పారిశ్రామిక విధానంలో సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించింది. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వైపు అడుగులు వేస్తున్నామని, పెట్టుబడులను వారాల వ్యవధిలోనే కార్యరూపంలోకి తెచ్చేలా 2035 నాటికి రాష్ట్రాన్ని 'డే-జీరో రెడీ స్టేట్'గా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నమ్మకం, వేగం అనే రెండు అంశాలు ఏపీని కీలక పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

దావోస్‌లో జరిగిన 'ద ఫాస్ట్ లేన్: ఇన్వెస్టింగ్ ఎట్ ది స్పీడ్ ఆఫ్ గ్రోత్' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి సమయం ఆదా చేయడమే అతిపెద్ద లాభం. ఇదే రాష్ట్రానికి ఆర్థిక పోటీలో ఆధిక్యతను ఇస్తోంది. దీనికోసం రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక మండలి (ూఖూదీ) ప్రతినెలా సమావేశమై ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించడంతో పాటు, అంతర్గత సమస్యలను పరిష్కరిస్తోంది. భూమి, యుటిలిటీస్, పర్యావరణ అనుమతుల వంటి అంశాల్లో వరుస అనుమతులకు బదులుగా ప్యారలల్ ప్రాసెసింగ్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ప్రాజెక్టులు ప్రారంభించే సమయాన్ని గణనీయంగా తగ్గించాం" అని వివరించారు.'డే-జీరో రెడీ స్టేట్' అంటే...!2035 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 'డే-జీరో రెడీ స్టేట్'గా గుర్తింపు పొందేలా చేయడమే తమ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. అంటే, పెట్టుబడి నిర్ణయం తీసుకున్న కొన్ని వారాల్లోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా వ్యవస్థను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో నిర్ణయాలు వ్యక్తుల ఇష్టానుసారం కాకుండా, పటిష్టమైన వ్యవస్థ ఆధారంగా జరుగుతాయని హామీ ఇచ్చారు. రియల్ టైం డేటాతో పనిచేసే యూనిఫైడ్ డిజిటల్ గవర్నెన్స్ ద్వారా జాప్యాన్ని ముందుగానే గుర్తించి, అవరోధాలను తొలగిస్తున్నామని వివరించారు.నిబంధనల సరళీకరణపరిపాలనలో వేగాన్ని పెంచేందుకు డీ-రెగ్యులేషన్ డ్రైవ్‌లో భాగంగా గత 18 నెలల్లో 50కి పైగా సంస్కరణలు చేపట్టామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నాలా చట్టాన్ని రద్దు చేశామని, డీ-క్రిమినలైజేషన్ దిశగా మరిన్ని చర్యలు తీసుకోనున్నామని వెల్లడించారు. తాము రిస్క్ బేస్డ్ రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను అనుసరిస్తున్నామని, తక్కువ రిస్క్ ఉన్న ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇస్తూ, అధిక ప్రభావం చూపే ప్రాజెక్టుల విషయంలో లోతైన పరిశీలన చేస్తున్నామని చెప్పారు. ఇది సుస్థిర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

ఎంఎస్ఎంఈ ఆధారిత వృద్ధిరాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని కొన్ని నగరాలకే పరిమితం చేయకుండా, అన్ని ప్రాంతాలకు విస్తరింపజేస్తున్నామని లోకేశ్ తెలిపారు. ఇందులో భాగంగా 175 నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ప్రతి జిల్లాలో ఎంఎస్ఎంఈ ఆధారిత వృద్ధి ద్వారా ఉద్యోగాలు, ఆదాయం, సంపద సమానంగా పంపిణీ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పార్కును స్థానిక వనరుల ఆధారంగా, అగ్రో-ప్రాసెసింగ్, సముద్ర ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల కోసం ప్రత్యేక క్లస్టర్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఇది వలసలను తగ్గించడంతో పాటు, పెద్ద పరిశ్రమలకు సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు.

పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు, నాణ్యమైన మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడమే ఏపీ ప్రత్యేకత అని లోకేశ్ అన్నారు. విధానాల స్థిరత్వం, సంస్థల విశ్వసనీయతతో పెట్టుబడిదారులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. నమ్మకం, వేగం రెండూ కలిసి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పోటీ వాతావరణంలో ఒక ప్రత్యేక పెట్టుబడి గమ్యస్థానంగా నిలబెడుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కెర్నీ సీనియర్ పార్టనర్ సుకేతు గాంధీ, గూగుల్ ఏసియా-పసిఫిక్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా, కాగ్నిజెంట్ గ్లోబల్ సీఎఫ్ఓ జతిన్ దలాల్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా తదితరులు పాల్గొన్నారు.



# టుడే

మాచర్ల తెలుగు దినపత్రిక

ప్రకాశం మార్కాపురం




# నేను వస్తున్నా

➤ పాదయాత్రతో మిలోఉంటా - కార్యకర్తలు అధైర్యపడవద్దు

➤ జగన్ ప్రకటనతో ఉమ్మడి ప్రకాశంలో వైసీపీశ్రేణుల్లో పెల్లుభికిన ఆనందం

➤ నాడు 2017 పాదయాత్ర 2019 అధికారం నేడు 2027 పాదయాత్ర 2029 అధికారం ఖాయమా?



(ప్రకాశం జనవరి 21 టుడేమాచర్లన్యూస్)

ప్రభుత్వానికి మిగిలింది ఇంకా మూడేళ్లు మాత్రమే ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతానని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధువారం ఒక ప్రకటనలో తెలిపారు. దింతో ఉమ్మడి ప్రకాశంజిల్లాలో ఉన్న వైసీపీశ్రేణుల్లో ఆనందం పెల్లుభికింది.ఆయన ప్రకటనను వాట్సాప్ లలో ఒకరికి కొకరు షేర్ చేసుకున్నారు.జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తాడటం అని జనాలలో ప్రచారం మొదలైంది.ఏడాదిన్నర తరువాత అంటే 2027లో పాదయాత్రచేసే అవకాశం ఉన్నది.అంతేకాదు 2017లో పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చాడని 2027లో పాదయాత్ర మొదలు పెడితే 2029లో అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. ఇప్పటివరకు పార్టీఅధికారంలేదని ఇబ్బదులు పడుతున్న నిజమైన వైసీపీ కార్యకర్తలకు ఇది వారికీ బూస్ట్ నిచ్చే వార్తేనని చెప్పాలి. అందులో దాదాపు ఏడాదిన్నర పాటు ప్రజల్లోనే ఉంటాననడంతో వారి ఆనందానికి అవధులు లేకుండపొయ్యాయి.

# కొండపిలో మంత్రి డిఎస్ బీవీ స్వామి పర్యటన

➤ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన భవనాల నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి

కొండేపి, జనవరి 22 టుడే మాచర్ల న్యూస్



ప్రకాశం జిల్లా కొండేపిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న పలు భవనాల నిర్మాణ పనులు మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు నూతన భవనాలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖను గాలికొదిలి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.



# నేడే మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలు

➤ ఉమ్మడి ప్రకాశంజిల్లాలో భారీ ఏర్పాట్లు

➤ కొత్తజిల్లాల్లో ఎవరికి వారు పోటీ కార్యక్రమాలు

➤ యర్రగొండపాలెంలో, కనిగిరిలో జరిగే కార్యక్రమాల పైనే అందరి ఆసక్తి

(ఒంగోలు/మార్కాపురం జనవరి 22 టుడే మాచర్ల న్యూస్)

ఆంధ్రప్రదేశ్ ఐటిశాఖ మంత్రివర్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కుమారుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు నేడు ఘనంగా నిర్వహించేందుకు ఉమ్మడి ప్రకాశంజిల్లాలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు భారీ ఏర్పాట్లలో నిమజ్ఞమయ్యారు.గత మూడు రోజులనుండి లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు మొదలు పెట్టారు.ఎవరికీ వారు వివిధ కార్యక్రమాలు నిర్వహించి మంత్రి నారా లోకేష్ చేత మంచి మార్కులు కొట్టయ్యాలని చూస్తున్నారు.ఇదిలా ఉండగా ఒంగోలు పార్లమెంట్ పరిధిలో ఉన్న యర్రగొండపాలెం, కనిగిరిలో జరిగే కార్యక్రమాలపై ఆసక్తి చూపుతున్నారు. ఎందుకంటే యర్రగొండపాలెంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా అక్కడ వైసీపీ ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్ రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలు నిర్వహించి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. ఉమ్మడి ప్రకాశంలో అధికారపార్టీ ఎమ్మెల్యేలు ఉన్న ఎవ్వరు కూడ ఆ సాహసం చెయ్యలేదు. కాని ఎమ్మెల్యే చంద్రశేఖర్




చేశారు. ఇక్కడ టిడిపి ఇంచార్జిగా ఉన్న గూడూరి ఎరిక్షన్ బాబు ఎమ్మెల్యే చంద్రశేఖర్ ను మించి తమ అధినాయకుడుకి కుమారుడు లోకేష్ జన్మదిన వేడుకలలో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటారో లేదో నని మార్కాపురం జిల్లా ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరోప్రక్క కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్లమెంట్ అధ్యక్షులు గా నియమితులైన తరువాత మొదటిసారి మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలు జరగడం ఒక పెనుసవాల్ అనిచెప్పాలి. ఎందుకంటే జనవరి నూతన సంవత్సర వేడుకలు ఉమ్మడి ప్రకాశంకాదు చుట్టుప్రక్కల మూడుజిల్లాలో ఎక్కడ జరగని విధంగా నిర్వహించి కనిగిరి చరిత్రలో ఒక వినూత్న కార్యక్రమం నిర్వహించి శబాష్ అందరి మన్నలనుపొందారు. లోకేష్ జన్మదిన వేడుకలు కూడ నూతన సంవత్సర రేంజిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారోమోనని జిల్లాలో అందరు చర్చించు కుంటున్నారు. మరి వారు ఏరేంజిలో లోకేష్ జన్మదినవేడుకలు నిర్వహిస్తారో వేసిచూదాం.ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుమారుడు ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు చెబుదాం

# గణతంత్ర దినోత్సవవేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

(మార్కాపురం జనవరి 22 టుడే మాచర్ల న్యూస్)

మార్కాపురంపట్టణంలోని ఎస్వికేపి కళాశాల మైదానంలో ఈనెల 26 వతేదీన నిర్వహించే గణతంత్రదిన వేడుకల ఏర్పాట్లను మార్కాపురంజిల్లా ఇంచార్జి కలెక్టర్ పి.రాజాబాబు గురువారం పరిశీలించారు.మార్కాపురం జిల్లా ఏర్పడిన తరువాత తొలిసారిగా అధికారకంగా జిల్లాస్థాయిలో వేడుకలు జరుగుతుండటం మంత్రులు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటునందున అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కార్యక్రమంలో పాల్గొనే వారికీ తగిన ఏర్పాట్లు చెయ్యాలని కలెక్టర్ స్థానిక అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ పులిశ్రీనివాసులు ఇతర అధికారులు ఉన్నారు



# ఆంధ్ర కేసరి యూనివర్సిటీలో 'వక్త' గోడ పత్రిక ఆవిష్కరణ

ఒంగోలు జనవరి 22 టుడే మాచర్ల న్యూస్

జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వక్త 2026 కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలోని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ గోడ పత్రికను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. డి.వి.ఆర్. మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వక్త వంటి ఉపన్యాస కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, స్పష్టమైన భావవ్యక్తీకరణ, తార్కిక ఆలోచన, విమర్శనాత్మక దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.యూనివర్సిటీ స్థాయిలో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులు పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలు, ప్రజాజీవితం, సమాజ సేవ రంగాల్లో ధైర్యంగా ముందుకు సాగగలరని ఆయన పేర్కొన్నారు. ఉపన్యాస కళ విద్యార్థులను సామాజికంగా చైతన్యవంతులుగా, సమస్యలను విశ్లేషించే సామర్థ్యం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దుతుందని తెలిపారు.వక్త గోడ పత్రిక ద్వారా రాబోయే రోజుల్లో నిర్వహించబోయే వక్త కార్యక్రమాల వివరాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, సామాజిక స్పృహ గల వక్తలను తయారు చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జన విజ్ఞాన వేదిక



నాయకులు వివరించారు.ఈ కార్యక్రమంలోజన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లా మధు , రాష్ట్ర కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు , జిల్లా అధ్యక్షులు చిగురుపాటి చిన్నాజీ , జిల్లా ప్రధాన కార్యదర్శి కెటిసి పాపారాయుడు , రాష్ట్ర సమాచార కార్యదర్శి మీనా,మధు, శరత్ , జి.సి.హెచ్. వెంకటేశ్వర్లు , చిట్టెం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కనిగిరి మోడల్ స్కూల్లో స్పోర్ట్స్ మీట్

➤ పాల్గొన్న ఇతర పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు

➤ అభినందించిన మండల విద్యాశాఖ అధికారులు

(కనిగిరి జనవరి 22 టుడేమాచర్లన్యూస్)

కనిగిరిలోని ఏపీ మోడల్ స్కూల్ నందు ప్రధానోపాధ్యాయురాలు తులసి పద్మావతి ఆధ్వర్యంలో 21,22 తేదీలలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు.మోడల్ స్కూల్ పాటుగా క్లస్టర్ లోని వివిధ పాఠశాలలైన జెడ్.పి.హెచ్.ఎస్ తుమ్మ గుంట, ట్రైబల్ వెల్ఫేర్ తదితర పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా వాలీబాల్,క్రికెట్, కబడ్డీ, త్రో బాల్ ఖో-ఖో వంటి వివిధ విభాగాలలో క్రీడలను రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారులు సుబ్బారావు మరియు నారాయణ రెడ్డి ఇరువురు పాల్గొని క్రీడాకారుల వద్ద గౌరవ వందనం స్వీకరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ క్రీడాకారుడు కాశీ విశ్వనాథ రెడ్డి జిల్లా మరియు రాష్ట్రస్థాయి విజేతలైన మోడల్ స్కూల్ క్రీడాకారుల వద్ద టార్చిని అందుకొని జ్యోతిని వెలిగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల్లో రాణించిన విద్యార్థులు జీవితంలో ఎన్నో విజయవకాశాలు అందుకుంటారని తెలిపారు.తల్లిదండ్రుల కమిటీ తరపున పాల్గొన్న పందిటి మోహన్ విద్యార్థుల్లో దాగివున్న వివిధ శక్తులను వెలికి తీయడానికి ఈ క్రీడలు ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ వి.వి.రమణయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు పి.జాన్ మరియు ఇతర ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు






# వివాహవేడుకలోపాల్గొన్న దద్దాలనారాయణ తండ్రి పెద్ద మాలకొండయ్య

(కనిగిరి జనవరి 22 టుడే మాచర్ల న్యూస్)

కనిగిరి టౌన్ 12వ వార్డు పాతూరులో మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు అన్నకుమారుడు చింతగుంట్ల కిషోర్ వెడ్స్ సలోమీ వివాహ వేడుకలు గురువారం కనిగిరిలో జరిగాయి.ఈవివాహ వేడుకలకు కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గతండ్రి దద్దాల పెద్ద మాలకొండయ్య పాల్గొని నూతన వధు, వరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలో మున్సిపాల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ జడ్పీటిసి మడతల కస్తూరి రెడ్డి,గంగసాని హుస్సేన్ రెడ్డి,సూరసాని మోహన్ రెడ్డి, కటికల వెంకటరత్నం,పులి శాంతి,రాచపూడి మాణిక్యరావు,పులి శ్రీనివాసులు రెడ్డి,దాసరి మురళి, పలుకూరి భాస్కర్,షేక్ మీరావలి,జొన్నలగడ్డ గోవిందయ్య,శ్రీరామ శ్రీనివాసులు,ఎలిక అచ్చయ్య, మితికాల బాలకృష్ణ,పోతల రమేష్,తాతపూడి రాము,వాకమల్ల కోటిరెడ్డి,పాతకొట్టు పిచ్చిరెడ్డి,మల్లెల వెలుగొండయ్య,సయ్యద్ నాయిబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బహుమతులు అందచేసిన తహసీల్దార్ శ్రీనివాసరావు

కొండేపి జనవరి 22 టుడే మాచర్ల న్యూస్

16వ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కొండపి నియోజకవర్గం లోని 6 మండలాల పరిధిలోని గెలుపొందిన విద్యార్థులను నియోజకవర్గ స్థాయిలో శాంతినికేతన్ హైస్కూల్, కొండేపి నందుపోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగముగాప్రథమ, ద్వితీయ తృతీయస్థానాలలో నిలిచిన విద్యార్థులకు మెమోంటులు సర్టిఫికెట్లతో ఆ మండలాల విద్యా శాఖ అధికారుల సమక్షంలో కొండపి మండల తహశీల్దార్ శీలం శ్రీనివాసరావు చేతులు మీదుగా బహుమతులు అందజేశారుఇక్కడ గెలుపొందిన విద్యార్థులు 23.01.2026 జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు. అని ఎమ్మార్వో శ్రీనివాసరావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేఖ ఎంఈఓ టు రామారావు శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ మలసాని హరినాథ్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వర్లు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు





# రబీ పంట నమోదులో కీలక మార్పులు ఏ ఓ.వెంకటేష్

మర్రిపూడి జనవరి 22 టుడే మాచర్ల న్యూస్

రబీ 2025 – 26 సీజన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఈ పంట నమోదు విధానంలో కీలక మార్పులు చేసినట్లు కాకర్ల క్షేత్ర పర్యటనలో భాగంగా మర్రిపూడి మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ తెలిపారు. రైతులు సాగు చేసిన పంట వివరాలను స్వయంగా పరిశీలించడానికి, తప్పులు ఉంటే ఫిర్యాదు చేయడానికి, సరిగా ఉంటే ధృవీకరించడానికి వెబ్సైట్ ద్వారా అవకాశం కల్పించినట్లు తెలిపారు. రైతులు ఆధార్ నంబర్తో లాగిన్ అయి వివరాలను తెలుసుకోవచ్చని చెప్పారు. పంట నమోదు తేదీకి రెండు రోజులు ముందు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్ఎంఎస్ ద్వారా రైతులకు సమాచారం పంపుతారని, నమోదు పూర్తయ్యాక మరొక ఎస్ఎంఎస్ ద్వారా పంట వివరాలు తెలియజేస్తారని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా రైతులు నమోదు సమాచారాన్ని పరిశీలించి ఎటువంటి పొరపాట్లు లేకుంటే ధృవీకరించాలి, తప్పులుంటే ఫిర్యాదు చేయాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ సూచించారు. పంటల సాగు పరిస్థితులను ఏఐ టెక్నాలజీ ద్వారా విశ్లేషణ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పంట నమోదు ఫిబ్రవరి 20వ తేదీ లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని, రైతులు ఈ నూతన మార్పులను ఉపయోగించుకొని నమోదు పక్రియలో భాగస్వాములు కావాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీను, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాసరావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.







# వేమవరం గ్రామంలో శానిటేషన్ పనులను పరిశీలించిన ఎంపీడీఓ

మర్రిపూడి జనవరి 22 టుడే మాచర్ల న్యూస్

మండలంలోని వేమవరం గ్రామంలో గురువారం యం.పీ.డి.ఓ, షేక్. నాగూర్ వలి, పి.డి.ఓ వి. రామాంజనేయులు, సర్పంచ్ ముప్పరాజు సుబ్బయ్య గ్రామ పరిధిలోని శానిటేషన్ పనులను పరిశీలించారు. అలాగే తడి చెత్త , పొడి చెత్త విడి సేకరణ విధానంపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఎస్ డబ్లుపిసి షెడ్ పరిశీలించి దాని పరిసరాల చుట్టూ బాగుచేయించి ఉపయోగంలోకి తీసుకోరావాలని ఆదేశించారు. అందులో వర్మి తయారు చేయాలని సూచించారు.




# వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం

కొండేపి జనవరి 22 టుడే మాచర్ల న్యూస్

స్థానిక వెలుగు కార్యాలయంలో ఈనారి మరియు సిఆర్పి లకు ఏపిఎమ్ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఏ పి యం గోపినాథ్ మాట్లాడుతూ ఈనారి మరియు సీఆర్పీలు గ్రామస్థాయిలో ఉన్న చిన్న సంఘాలకు సమావేశ ఏర్పాటు చేయుటము పుస్తక నిర్వహణ చేయడం మరియు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించి సంఘాల యొక్క ప్రతిష్టత కోసం పనిచేయాలని తెలియజేశారు. సి సి మల్లికార్జున రావు మాట్లాడుతూ సంఘాలలో జరుగుతున్న ఆర్థిక లావాదేవీల పారదర్శకత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన డబ్బులు మన లెక్కలు యాప్ ప్రతి సభ్యురాలు చేత డౌన్లోడ్ చేయించి ఈ యాప్ వల్ల వచ్చే ఉపయోగాలు ప్రతి గ్రూపు కు తెలియచేసి సంఘాల్లో జరుగుతున్న లోపాలను సవరించాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా జీవనోపాదనలో భాగంగా పీఎం ఈ జి పి మరియు పీఎం యఫ్ ఈ పథకాల గురించి సభ్యులకు తెలియజేసి ఈ పథకం అప్లై చేసుకునే విధంగా సభ్యులందరికీ అవగాహనా కల్పించాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సిసి లు గోవిందమ్మ, రామంజనేయులు, అకౌంటెంట్ కోటేశ్వరి మరియు వివిధ గ్రామాల వి ఓఏ లు ఈనారి మరియు సిఆర్పిలు పాల్గొన్నారు





PRINTED BY OBULASETTY RADHAKRISHNA DASS by YARAGORLA HARI KRISHNA on behalf of YARAGORLA HARI KRIHNA ,printed at and published at 3-23, MARRIPUDI MANDALM KELLAMPALLI ,PRAKSHAM -523240 E mail yaragorlamacharla99@gmail. com mobile 99122 51878